ఆర్టీసీ బస్సులో బంగారం అపహరణ

మన్సూరాబాద్, డిసెంబర్ 14: ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న ఓ వృద్ధురాలి బ్యాగులో నుంచి బంగారు ఆభరణాన్ని గుర్తు తెలియని దుండగులు అపహరించిన ఘటన ఎల్బీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం.. ఎల్బీనగర్, సాగర్ రింగ్‌రోడ్డు సమీపంలోని మల్లికార్జుననగర్‌లో కుటుంబసభ్యులతో కలిసి కొత్తపల్లి వసుమతి(63) నివాసముంటుంది. ఈనెల 12వ తేదీన ఫుట్కేసర్‌లోని ఓ వివాహానికి హాజరైంది. శుభకార్యం ముగిసిన అనంతరం తన మెడలోని మూడు తులాల బంగారు నాను(బంగారు చైన్) బ్యాగులో భద్రపర్చుకున్నది. ఫుట్కేసర్ నుంచి ఉప్పల్.. ఉప్పల్ నుంచి మరో బస్సులో సాగర్ రింగ్‌రోడ్డు సమీపం మల్లికార్జుననగర్‌లోని తన ఇంటికి తిరిగి వచ్చింది. ఈనెల 13న ఉదయం బంగారు ఆభరణాన్ని బీరువాలో భద్రపర్చేందుకు బ్యాగులో చూడగా కనిపించలేదు. బస్సులో ప్రయాణిస్తున్న సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు తన బంగారు ఆభరణాన్ని దొంగిలించారని వృద్ధురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎల్బీనగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

IN THE HIGH COURT OF JUDICATURE FOR THE STATE OF TELANGANA AT HYDERABAD

I.A. No. 3 of 24
IN
WP. No. 27079 of 2024

Between:
Dr. G Garlapati Ananth Reddy S/o Late Madhusudhana Reddy Aged about 76 years Occ Retired Medical Officer R/o C-Block 1104 Aparna Serene Park Kondapur Serilingampally Mandal Ranga Reddy District. ....Petitioner/Petitioner

AND

1. Gundla Sripal Reddy S/o. Ramul Reddy, Aged: 55 years,H.No.13-6-439/1/A/98, Balaji Nagar, Gudimalkapur, Mehdipatnam, Hyderabad - 500264.
2. Smt.Gundla Vijaya W/o Ramul Reddy, Aged: 50 years, H.No.13-6-439/A/98, Gudimalkapur, Mehdipatnam, Hyderabad-500264.
...Proposed Respondent Nos.6 and 7/Proposed Respondents 6 and 7

Take notice that the petitioner Dr. G Garlapati Ananth Reddy has filed WP. No.27079 of 2024 before the Hon'ble High Court praying the Hon'ble Court to issue a Writ, Order or Direction more particularly one in the nature of Writ of Mandamus declaring the Order dated 28.01.2021 passed by the fourth respondent Special Tribunal therein in Old Case No F2/8992/2015 (Old Revenue Court: Additional Collector, Nalgonda) New Case No F2/Spl.Tribuna1/0064/2021 as illegal, arbitrary, contrary to law, violative of the Principles of natural justice and also violative of Articles 14, 21 and 300A of the Constitution of India, 1950.

Since you were parties to the order, implead application was filed to bring you on record in the writ petition, as notice could not be served upon you by postal mode, I.A. No. 3 of 2024 was filed, and Hon'ble High Court permitted the petitioners to serve the notices on you by way of paper publication and posted the said writ petition to 26-12-2024.

Hence, you are hereby requested to appear before the Hon'ble High Court either in person or through your counsel, failing which the matter will be decided on merits.

M/s. M.V. DURGA PRASAD
M. SURENDER REDDY, BOTLA VENKATESWARA RAO,
NAUSHEEN NAJM US SAHAR Advocates,
Plot No.332-B, Phase-III, Road No.82, Jubilee Hills, Hyderabad-500 096.

పరిష్కారమైన కేసులు 1,60,313

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కోర్టులో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌కు విశేష స్పందన
- పాల్గొన్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్‌పాల్, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి పంచాక్షరి

జాతీయ లోక్ అదాలత్‌లో మాట్లాడుతున్న తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మన్, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్‌పాల్ తదితరులు

చర్లపల్లి, డిసెంబర్ 14:జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, తెలంగాణ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కోర్టు ఆవరణలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌ను తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మన్, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్‌పాల్, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి పంచాక్షరిలు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి బాలభాస్కర్‌రావుతో కలిసి ప్రారంభించారు. జాతీయ లోక్ అదాలత్‌లో జిల్లా వ్యాప్తంగా ఇరువై నాలుగు బెంచిలను ఏర్పాటు చేసి 456 సివిల్ కేసులు, 1,59,476 అన్ని రకాల క్రిమినల్ కేసులు, 381 ప్రీ లిటిగేషన్ కేసులను పరిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఎగ్జిక్యూటీవ్ చైర్మన్, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్‌పాల్ మాట్లాడుతూ కక్షిదారులకు సమన్యాయంతో పాటు సత్వర న్యాయం అందించేందుకు జాతీయ లోక్ అదాలాత్ ఎంతగానో ఉపయోగపడుతుందని, కక్షిదారులు పట్టుదలకు పోకుండా రాజీ మార్గంలో కేసులను పరిష్కరించుకొవాలని ఆయన సూచించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి బాల భాస్కర్‌రావు మాట్లాడుతూ రాజీ మార్గమే రాజ్య మార్గమని, కేసులను సత్వరమే పరిష్కరించేందుకు జాతీయ లోక్ అదాలాత్ ఎంతగానో ఉపయోగపడుతుందని, జాతీయ లోక్ అదాలాత్‌కు మంచి స్పందన వచ్చిందన్నారు. లోక్ అదాలాత్‌లో 13.1కోట్ల పరిహారం చెల్లించామని ఆయన పేర్కొన్నారు. ఈ లోక్ ఆదాలాత్‌లో న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కిరణ్‌కుమార్, 1వ అదనపు న్యాయమూర్తి రఘునాథ్‌రెడ్డి, జిల్లా అదనపు న్యాయమూర్తి విక్రం, కుషాయిగూడ డీసీపీ వెంకటరమణ, ఏసీపీ మహేశ్, వివిధ కోర్టుల న్యాయమూర్తులు, బార్ అసోసియెషన్ అధ్యక్షుడు అమరేందర్‌రెడ్డి లతో పాటు న్యాయవాదులు, కక్షిదారులు, పోలీస్‌సిబ్బంది, బ్యాంక్, బీఎన్ఎస్ఎల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రాజీయే రాజమార్గం..

- జిల్లా జడ్జి రమాకాంత్
- త్వరగా కేసులు పూర్తి చేసుకున్న కక్షిదారులకు అవార్డులు ప్రదానం
- లోక్ అదాలత్‌లో అధిక కేసుల తొలగింపులో హైదరాబాద్ జిల్లా ప్రథమ స్థానం

కక్షిదారులకు అవార్డు ప్రదానం చేస్తున్న జడ్జి రమాకాంత్, అధ్యక్షుడు రాజ్యవర్ధన్‌రెడ్డి, కార్యదర్శి అరుణకుమారి, డీసీపీ మనోహర్, ఏపీ రాంరెడ్డి

నాంపల్లి క్రిమినల్ కోర్టులు, డిసెంబర్ 14 (నమస్తే తెలంగాణ): రాజీయే రాజమార్గమని, గతంతో పోల్చితే తెలంగాణ రాష్ట్రంలోని అన్ని కోర్టుల్లో తక్కువ సమయంలోనే కేసులు పూర్తవుతున్నాయని నాంపల్లి కోర్టు 1వ అదనపు జిల్లా జడ్జి రమాకాంత్ స్పష్టం చేశారు. హైదరాబాద్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి అరుణకుమారి ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన జాతీయ లోక్ అదాలత్ ప్రారంభోత్సవానికి హాజరై మాట్లాడారు. కోర్టుల చుట్టూ తిరిగి సమయంతోపాటు డబ్బులు పోగొట్టుకునే అవకాశం అధికంగా ఉండేదని, జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడంతో కక్షిదారులు కేసులను రాజీ చేసుకుంటున్నారన్నారు. కేసుల సంఖ్య గణనీయంగా తగ్గించేందుకు లోక్ అదాలత్ ఉపయుక్తంగా ఉన్నదన్నారు. కోర్టుకు వెళ్లితే చాలు సమయం వృధా అవుతుందనే ఆలోచన సామాన్యుడికి ఉంటుందని, అందుకు పెండింగ్‌లో ఉన్న కేసులతో కొత్త కేసులను కోర్టులు విచారణకు స్వీకరించకపోవడం జరుగుతుందన్నారు. నాంపల్లి కోర్టుల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజ్యవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. గత లోక్ అదాలత్‌లో అధిక కేసులను తొలగించి హైదరాబాద్ జిల్లా ప్రథమ స్థానంలో నిలువడం హర్షించదగ్గ విషయమని కొనియాడారు. ఈ సందర్భంగా రాజీ చేసుకున్న ఇరువర్గాలకు చెందిన కక్షిదారులకు అవార్డులను ప్రదానం చేశారు. కార్యక్రమానికి డీసీపీ మనోహర్, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ రాంరెడ్డి, సూపరింటెండెంట్ సుజాత, సిబ్బంది సుభాష్‌చంద్ర, ఫాతిమా, సలీం, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

డబ్బులడిగితే హైదరాబాద్ దాటవు..

- సాఫ్ట్‌వేర్ సంస్థ నిర్వాహకుడికి బెదిరింపులు
- నౌహిరా షేక్‌తోపాటు ఆమె భర్తపై కేసు

బంజారాహిల్స్, డిసెంబర్ 14: డబ్బుల గురించి మరోసారి అడిగితే హైదరాబాద్ దాటి పోలేవు.. ప్రాణాలు పోగొట్టుకుంటావంటూ ఓ సాఫ్ట్‌వేర్ సంస్థ నిర్వాహకుడిని బెదిరించిన హీరా గ్రూప్ చైర్మన్ నౌహిరా షేక్‌తోపాటు ఆమె భర్తపై బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. వివరాల్లోకి వెళ్తే.. బెంగళూరుకు చెందిన ఒన్ హెల్ప్ టెక్నాలజీస్ అనే సంస్థ 2021-23లో నౌహిరా షేక్‌కు చెందిన హీరా గ్రూపులో డిపాజిటర్లకు సంబంధించిన యాప్ తయారీ చేయడంతో పాటు డాటా ఎంట్రీ సేవలు అందించారు. సుమారు 50 మంది సిబ్బంది ఒన్ హెల్ప్ టెక్నాలజీస్ సంస్థలో పనిచేశారు. ఈ ప్రాజెక్టు కోసం రూ.8.46 కోట్లు ఖర్చు కాగా, సుమారు రూ.1కోటి వరకు నౌహిరా షేక్ చెల్లించారు. కాగా, మిగిలిన రూ.7.46 కోట్లను చెల్లించడంలో విఫలమైన నౌహిరా షేక్‌ను కలిసేందుకు ఈనెల 11వ తేదీన బెంగళూరు నుంచి ఒన్ హెల్ప్ టెక్నాలజీస్ సంస్థ ఎండీ మహ్మద్ అఖిల్ నగరానికి వచ్చాడు. బంజారాహిల్స్ రోడ్ నం.12లోని ఎమ్మెల్యే కాలనీలో ఉన్న నౌహిరా షేక్ ఇంటికి వెళ్లి ఆమెను కలిసి తనకు రావాల్సిన డబ్బులు ఇవ్వాలని, తాను సిబ్బందికి జీతాలు ఇవ్వాల్సి ఉందంటూ ఆమెను కోరారు. దీంతో తీవ్ర ఆగ్రహానికి గురైన నౌహిరా షేక్, ఆమె భర్త సమీర్‌ఖాన్‌తో కలిసి తీవ్ర పదజాలంతో దూషించడంతోపాటు డబ్బుల కోసం మరోసారి వస్తే హైదరాబాద్ దాటి వెళ్లలేవని, ప్రాణాలు తీస్తామంటూ హెచ్చరించారు. ఈ మేరకు బాధితుడు బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, కోర్టు అనుమతి తీసుకున్న పోలీసులు శనివారం నౌహిరా షేక్, సమీర్ ఖాన్ మీద బీఎన్ఎస్ 351(2), 351(4) సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

దేవాలయంలో చోరీకి యత్నం పాత నేరస్తుడి అరెస్ట్

నర్సింహచారి

మన్సూరాబాద్, డిసెంబర్ 14: అయ్యప్పస్వామి దేవాలయంలో హుండీలోని నగదును ఈనెల 9న చోరీకి యత్నించిన ఓ పాత నేరస్తుడిని ఎల్బీనగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, చింతల్, వాజ్‌పేయ్‌నగర్‌కు చెందిన శ్రీరామ్ నర్సింహచారి(38) వృత్తిరీత్యా డ్రైవర్. వచ్చిన జీతంతో జల్సాలు, కోరికలు తీర్చుకోవడం కష్టంగా ఉండటంతో దొంగతనాలు చేస్తున్నాడు. పలు పోలీస్‌స్టేషన్ల పరిధిలో దొంగతనాలు చేసిన కేసుల్లో అరెస్ట్ చేసి జైలుకు పంపగా.. నవంబర్ చివరి వారంలో జైలు నుంచి విడుదల య్యాడు. శ్రీరామ్ నర్సింహచారి 23 కేసుల్లో నిందితుడు. జైలుకు వెళ్లి వచ్చినప్పటికీ నర్సింహాచారిలో మార్పు రాలేదు. మన్సూరాబాద్‌లోని అయ్యప్పస్వామి దేవాలయంలోకి ఈనెల 9న అర్ధరాత్రి చొరబడి హుండీని అపహరించాడు. హుండీని బైకుపై తీసుకెళ్లేందుకు యత్నిస్తుండగా.. అటుగా వచ్చిన యువకులు గమనించి కేకలు వేశారు. హుండీని అక్కడే వదిలి ఆ యువకులను కత్తితో బెదిరించి పరారయ్యాడు. అయ్యప్పస్వామి దేవాలయ కమిటీ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎల్బీనగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సీసీటీవీ కెమెరాలో లభించిన ఆధారాలతో నర్సింహచారిని పోలీసులు గుర్తించారు. పాత నేరస్తుడైన నర్సింహచారిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

బైక్‌ను ఢీకొట్టిన టిప్పర్

- ఒకరి మృతి.. మరొకరికి తీవ్రగాయాలు
- గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఘటన

చల్లా లోహిత్(ఫైల్)

శేరిలింగంపల్లి, డిసెంబర్ 14: టిప్పర్ వాహనం ఓ ద్విచక్ర వాహాన్ని ఢీకొట్టిన ప్రమాదంలో ఓ సాఫ్ట్‌వేర్ ఇంజిర్ మృతి చెందగా.. మరొకరు తీవ్రంగా గాయపడ్డ ఘటన గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన ప్రకారం.. ఖమ్మం జిల్లా, ఉప్పలపాడు, లక్ష్మీనర్సింహాపురం గ్రామానికి చెందిన చల్లా లోహిత్(24) ఫైనాన్షియల్ డిస్ట్రిక్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నాడు. సమీపంలో గౌలిదొడ్డిలోని జగన్‌రెడ్డి మెన్స్ పీజీ హాస్టల్‌లో నివసిస్తున్నాడు. లోహిత్ శుక్రవారం అర్ధరాత్రి సమయంలో స్నేహితుడు బీహెచ్ఈఎల్ ప్రాంతానికి చెందిన రావిపూడి సాయి మహేశ్‌బాబు(24)తో కలిసి ద్విచక్ర వాహనంపై ఫ్రిఫ్‌సైడ్ రెస్టారెంట్ వైపు నుంచి ఐసీఐసీఐ టవర్స్ వైపు వెళ్తున్నారు. మార్గమధ్యలో అన్వయ కన్వెన్షన్ సమీపంలో గౌలిదొడ్డి వైపు నుంచి ఔటర్ సర్వీస్‌రోడ్డు వైపు వెళ్తున్న టిప్పర్ వేగంగా వచ్చి బైక్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో లోహిత్ తలకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందగా.. మహేశ్‌బాబు తీవ్రగాయాలకు గురయ్యాడు. సమాచారం అందుకున్న పోలీసులు చికిత్స నిమిత్తం మహేశ్‌బాబును సమీపంలోని కాంటినెంటల్ హాస్పిటల్‌కు తరలించారు. లోహిత్ మృతదేహాన్ని ఉస్మానియాకు తరలించి మృతుడి అన్న చల్లా నవనీత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని గచ్చిబౌలి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కాగా, టిప్పర్ నిర్లక్ష్యంగా దూసుకువచ్చి బైక్‌ను ఢీకొట్టినట్లు పోలీసులు వెల్లడించారు.

వైన్‌షాప్ ఎదుట వ్యక్తి అనుమానాస్పద మృతి

ఫుట్‌పాత్‌కు ఆనుకుని ఉన్న మెట్లపై పడి ఉన్న వ్యక్తి మృతదేహం

ఎర్రగడ్డ, డిసెంబర్ 14: బోరబండ బస్ టెర్మినల్ సమీపంలోని ఓ మద్యం దుకాణానికి ఎదురుగా శనివారం ఉదయం ఫుట్‌పాత్ మెట్లపై ఓ వ్యక్తి మృతదేహం ఉండటాన్ని స్థానికులు గమనించారు. స్థానికుల సమాచారం మేరకు సనత్‌నగర్ పోలీసులు అక్కడికి చేరుకుని సదరు మృతదేహానికి శవపంచనామా నిర్వహించి అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. కాగా, చనిపోయిన ఆ వ్యక్తి పేరు రాజు(33) అని, అతడు సారధీనగర్ సమీపంలోని గుడిసెల సముదాయంలో ఉండేవాడని స్థానికులు తెలిపారు.

నిత్యం గొడవలు.. ట్రాఫిక్ చిక్కులు

రోడ్డుపైనే వాహనాల పార్కింగ్.. వైన్‌షాప్‌ల వద్ద పరిస్థితి

రోడ్డుపై ట్రాఫిక్ సమస్య

ఎర్రగడ్డ, డిసెంబర్ 14: బోరబండ బస్ టెర్మినల్ సమీపంలో ప్రధాన రహదారిపై వరుసగా మూడు మద్యం దుకాణాలు ఉన్నాయి. ఈ దుకాణాలకు మద్యం కోసం వచ్చే వాళ్లు తమ వాహనాలను రోడ్డుపైనే నిలుపడంతో పలు సమస్యలు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా ఆర్టీసీ బస్సులు సహా ఇతర వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతున్నది. ఈ మద్యం దుకాణాల వద్ద పీకలదాకా మందు తాగి గొడవలకు దిగడం నిత్యకృత్యంగా మారింది. ఆ పరిసరాల్లో గతంలో అనుమానాస్పద మృతి సంఘటనలు చోటుచేసుకున్నాయి. తాజాగా శనివారం ఉదయం 33 ఏండ్ల వ్యక్తి మృతదేహం పుట్‌పాత్ మెట్లపై పడి ఉండటం స్థానికంగా సంచలనంగా మారింది. మద్యం దుకాణాల పరిసరాల్లో తలెత్తుతున్న ఈ సమస్యల కారణంగా అప్పుడప్పుడు పరిస్థితి ఉద్రిక్తంగా మారుతున్నది. రోడ్డుపై వాహనాల పార్కింగ్ విషయమై చర్యలు తీసుకోవాలని, వాహనాల రాకపోకలు సజావుగా జరిగేలా చేయాలని స్థానికులు కోరుతున్నారు.

కస్టడీ ముగియక ముందే ఏసీబీ కోర్టుకు నికేశ్‌కుమార్

నాంపల్లి క్రిమినల్ కోర్టులు, డిసెంబర్ 14(నమస్తే తెలంగాణ): రంగారెడ్డి జిల్లా నీటిపారుదల శాఖలో ఏఈఈ హెరుర్ నికేశ్‌కుమార్‌ను కస్టడీ సమయం ముగియక ముందే ఏసీబీ కోర్టు ఎదుట శనివారం హాజరుపర్చారు. నిందితుడిని నాలుగు రోజుల కస్టడీకి ఏసీబీ కోర్టు జడ్జి అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఆదివారం సాయంత్రం 5 గంటల లోపు కోర్టు ముందు హాజరుపర్చాల్సి ఉండగా.. ఒక్కరోజు ముందుగానే విచారణ ముగించి ఏసీబీ కోర్టు ఎదుట హాజరుపర్చడం జరిగింది. నిందితుడిని జ్యుడీషియల్ కస్టడీకి తరలిస్తూ ఏసీబీ జడ్జి ఉత్తర్వులు జారీ చేశారు. అనంతరం నిందితుడిని చంచల్‌గూడ జైలుకు తరలించారు. ఉద్యోగంలో చేరిన తేదీ 2-9-2013 నుంచి 30-5-2024 వరకు అక్రమంగా సంపాదించిన డబ్బుతో రూ.9,29,28,500 విలువ కలిగిన ఆస్తులను కొనుగోలు చేసినట్టు ఏసీబీ విచారణలో వెల్లడైంది. తన సంపాదన ప్రకారం కోటి రూపాయలు రాబడి- 30 లక్షల ఖర్చును సూచించినట్టు ఆధారాలు తెలుపుతున్నట్లు వివరించారు. రూ.70లక్షల జరిమానాగా తెలిపినట్టు అధికారులు తెలిపారు. ఇరిగేషన్ డివిజన్ నం.1 రెడ్‌హిల్స్‌లో ఏఈఈగా ఉద్యోగాన్ని నిర్వహిస్తూ అక్రమ సంపాదన ద్వారా రూ.8,59,28,500 ఆస్తులను తనపేరిట ఉన్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. కస్టడీ సమయంలో నిందితుడి నుంచి సేకరించిన వివరాల ప్రకారం సాక్ష్యాధారాల్ని కోర్టుకు సమర్పించనున్నది. నిందితుడి తండ్రి చిన్న వ్యాపారి, తల్లి మహాలక్ష్మి జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగం చేస్తున్నారు.

గంజాయి మత్తులో దాడి కేసు నమోదు

రామంతాపూర్, డిసెంబర్ 14: రామంతాపూర్‌లోని లక్ష్మీకాంత్‌నగర్ కాలనీలో గంజాయి బ్యాచ్ హల్‌చల్ చేసింది. వివరాల్లోకి వెళితే.. రామంతాపూర్ లక్ష్మీకాంత్ కాలనీలో బాలనర్సింహ అనే వ్యక్తి ఇంటి ముందు ఆటోను పార్కు చేశారు. అందులో ముగ్గురు వ్యక్తులు గంజాయి తాగుతున్నారు. నా ఇంటి ముందు నిలబెట్టిన ఆటోలో ఏం చేస్తున్నారని బాలనర్సింహ వారిని ప్రశ్నించారు. దీంతో గంజాయి తాగుతున్న వారు అతడితో గొడవకు దిగారు. ఇంతలో బాలనర్సింహ కుమారుడు భరత్ ఇంటి ముందు జరుగుతున్న గొడవ చూసి వచ్చి వారిని ఏమిటి గొడవ అని ప్రశ్నించడంతో గంజాయి తాగుతున్న వారు మరికొంత మందిని పిలిపించుకొని భరత్ ఇంట్లోకి వెళ్లి తలుపులు పగుల గొట్టి అతడిపై దాడి చేసి గాయపర్చారు. విషయం తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేశారు. ఓ నిందితుడిని అదుపులోకి తీసుకొని మిగితా వారి కోసం గాలిస్తున్నారు.

కార్గో పార్శిల్‌కు వచ్చినా డెలివరీ కాని కస్టమర్ల వస్తువులు వేలం

ఎంజీబీఎస్ లాజిస్టిక్ గోడౌన్‌లో 18, 19తేదీల్లో విక్రయం

సుల్తాన్ బజార్, డిసెంబర్ 14: తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మహాత్మాగాంధీ బస్‌స్టేషన్ ఆవరణలోని కార్గో, పార్శిల్ కొరియర్ సర్వీసు కౌంటర్ వద్ద ఈనెల 18, 19వ తేదీల్లో వేలం నిర్వహిస్తున్నట్లు సంస్థ ఉమ్మడి నల్గొండ, రంగారెడ్డి లాజిస్టిక్ మేనేజర్ రవీందర్ శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఎంజీబీఎస్ ఆవరణలోని కార్గో, పార్శిల్ కొరియర్ సర్వీసెస్ కౌంటర్‌కు చేరి డెలివరీ తీసుకోని కస్టమర్ల వస్తువులను ఈనెల 18, 19వ తేదీల్లో రెండు రోజులపాటు వేలం నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ వేలంలో ఎలక్ట్రిక్ వస్తువులు, ఐరన్, బైక్ అండ్ కార్ విడి భాగాలు, కంప్యూటర్ స్పేర్ పార్ట్స్, దుస్తులు, ప్లాస్టిక్, బుక్స్, రెగ్జిన్‌తోపాటు ఇతర వస్తువులు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ వేలం పాట మహాత్మా గాంధీ బస్‌స్టేషన్ ఆవరణలోని లాజిస్టిక్ గోడౌన్‌లో ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందని, వేలంలో పాల్గొనే ఆసక్తి కలిగిన వారు ఫోన్:93917 78825/91542 98865 లలో సంప్రదించాలని ఆయన కోరారు.

ఉరేసుకుని గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్య

హయత్‌నగర్, డిసెంబర్ 14:ఉరేసుకుని ఓ గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన ప్రకారం..బండ్లగూడ నుంచి గౌరెల్లికి వెళ్లేదారిలో ఇందుకూరి విల్లాస్ పక్కనున్న ఖాళీ స్థలంలో సర్కార్ చెట్టుకు ఓ గుర్తు తెలియని వ్యక్తి ఉరేసుకుని చనిపోయి కుళ్లిన మృతదేహం పడి ఉన్నది. పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ, కుంట్లూరు భూదాన్‌కాలనీకి చెందిన సారంగి వెంకటేశ్, అలియాస్ ముకుంద్ శనివారం ఉదయం 10 గంటలకు మేకలు మేపడానికి వెళ్లగా చెట్లల్లో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం కనిపించింది. విషయం తెలుసుకున్న హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ నాగరాజుగౌడ్, క్లూస్‌టీంతో వెళ్లి ఆధారాలు సేకరించి ఉస్మానియా ఆస్పత్రి ఫోరెన్సిక్ హెచ్ఓడీతో ఘటనా స్థలంలో పోస్టుమార్టం చేయించారు. మృతుడు రెండు, మూడు నెలల కిందట మృతి చెందినట్లు భావిస్తున్నారు. గుర్తుపట్టడానికి ఎలాంటి ఆధారాలు లభించలేదని, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలోకి డీటీయూ

సమావేశంలో మాట్లాడుతున్న లింగమల్లు యాదవ్

రవీంద్రభారతి, డిసెంబర్ 14: వచ్చే ఏడాది జరిగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలైన అదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఉమ్మడి జిల్లాల టీచర్స్ ఎమ్మెల్సీ నియోజకవర్గం నుంచి రిటైర్డ్ ఎంఈఓ రామరాజు, నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఉమ్మడి జిల్లాల నియోజకవర్గం నుంచి రిటైర్డ్ ఎల్ఎఫ్ హెచ్ఎం బాబు పోటీ చేయనున్నారని యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పాక లింగమల్లు యాదవ్ తెలిపారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇప్పటి వరకు అగ్రకులాల వారే నిలబడి గెలిచి, వారి స్వప్రయోజనాలే ఆలోచించారని, విద్యారంగం, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో విఫలమయ్యారని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీల గొంతుకను శాసన మండలిలో వినిపించేందుకు డీటీయూ తరపున ఇద్దరు ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించుకునేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. సమావేశంలో డీటీయూ రాష్ట్ర కార్యదర్శులు డి.ఉపేందర్, బి.సుధాకర్, కే.రాజు, ఉపాధ్యక్షులు పి.అశోక్, ఎన్.రమేశ్, సలహాదారులు ఆశన్న, కోశాధికారి పి.జనార్దన్, హరికిషన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా టీఎస్‌యూటీఎఫ్ 6వ మహాసభ

సిటీబ్యూరో, డిసెంబర్ 14(నమస్తే తెలంగాణ): తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ హైదరాబాద్ జిల్లా 6వ మహాసభ దోమలగూడలోని టీఎస్‌యూటీఎఫ్ భవన్‌లో శనివారం జరిగింది. ప్రభుత్వ విద్యా రంగాన్ని కాపాడుకోవాల్సిన అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి లక్ష్మారెడ్డి, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు రాజారావు, ఉపాధ్యక్షులు రేణు, నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యాం సుందర్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PEST CONTROL

★ARG పెస్ట్ కంట్రోల్, సర్వీస్, చెదలు 2BHK 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/- చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736. NT-326609

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-326601

★SLNS Jewellary Work: అన్ని బ్యాంకులు మరియు Pvt. Finance కంపెనీలలోని మీ Gold విడిపించి, ప్రస్తుత మార్కెట్ ధరకు కొనబడును. Ph: 6309617426. NT-339397

CHITS & DEPOSITS

★Regd. Chits: 5L, 10L, 15L, 20L, 25L, 50L & 1 Crore Chits. Commitment available. Contact: 8464919899. NT-326882

INSURANCE

★స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్‌లో కొత్త పాలసీ కోసం ఫోన్ చేయండి లేదా ఏజెంట్‌గా చేరడానికి సంప్రదించండి. ఫోన్: 9000543747. NT-000000

OLD AGE HOME

★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర